



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు 9


### చార్మినార్ ప్రాంతంలో
## మిలాద్ -ఉన్-నబీ పండుగ ఊరేగింపు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మిలాద్ -ఉన్ -నబీ పండుగను పురస్కరించుకుని ఆదివారం పాత నగరంలో ముస్లింలు ప్రశాంత వాతావరణంలో మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో భారీ ఊరేగింపు కార్యక్రమం జరిగింది, ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా నగర పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ బందోబస్తుకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పర్యవేక్షణలో,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో జరిగింది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు చార్మినార్వద్దకు చేరుకోగాను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ముస్లిం మతపెద్దలైన హాఫీజ్ ముజఫర్,సయ్యద్ పాష,ఇతర పెద్దలను పూలమాలతో ఘనంగా సత్కరించి,వారికి మిలాద్ -ఉన్ -నబీ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఊరేగింపు ప్రశాంతంగా సాగుతున్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ నగరం గంగా-జమునా తెహజీబ్కు ఇది ఒక నిదర్శనమని,హైదరాబాద్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈసారి ఊరేగింపులో డి.జె.లు,బైక్ స్టంట్ల విన్యాసాలు,రెచ్చగొట్టే ప్రసంగాలకు చాలా మేరకు పాత నగరంలో అడ్డుకట్ట పడింది. ఈ కార్యక్రమంలో నగర అడిషనల్ సి.పి. విక్రమ్సింగ్ మాన్, సౌత్ జోన్ డి.సి.పి.స్నేహా మెహ్రాతోపాటు ఏ.సి.పి.లు,ఇన్స్పెక్టర్లు ,ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, టాస్క్ఫోర్స్,ఏ.ఆర్. పోలీసులు,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సాయం
### సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు కూడా మధ్యలో ఆగిపోవద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం సనత్ నగర్ లోని ఈ-లైబ్రరీలో సంకేత్ సోషల్ ఆవేర్ నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 14 మంది పేద విద్యార్థులకు రూ.3 లక్షల 6 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఎంతోమంది తల్లిదండ్రులు ఉన్నత చదువులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో దాతల సహకారంతో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న సంకేత్ ఆర్గనైజేషన్ నిర్వాహకులను అభినందించారు.సంకేత్ సంస్థ చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్,సురేష్ గౌడ్,శేఖర్, ఫాజిల్,పురుషోత్తం,రాజేష్ ముదిరాజ్,జమీర్,సంకేత్ సంస్థ నిర్వాహకులు మురళి,మమత,ధన శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్లో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : మిలాద్-ఉన్-నబి వేడుకలు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్నగర్, యూసుఫ్ నగర్, హబీబ్నగర్ తదితర ప్రాంతాల్లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, అల్లాపూర్ పిఎస్ సిఐ వెంకటరెడ్డి ఊరేగింపు వేడుకల్లో పాల్గొని జెండా ఊపి ప్రారభించారు. గణేష్ నిమజ్జనం కారణంగా వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని మిగతా 2లో

### ముఖ్యమంత్రి సహాయ నిధి
## పేదల ఆరోగ్యానికి భరోసా



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన శ్రీ సాయి కార్తీక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా .20,74,500/- ఇరవై లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఆదివారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆయన నివాసంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి లబ్దిదారునికి చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు,మారబోయిన రాజు యాదవ్,కావూరి అనిల్, చిరుమూర్తి రాజు, అష్రాఫ్, క్రాంతి, అల్లం మహేష్, శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం కోసం భార్యపై దాడి
### నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



హయత్ నగర్, మేజర్ న్యూస్ : వరకట్నం కోసం ఓ వ్యక్తి తన భార్యపై దాడికి పాల్పడిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఒంగోలుకు చెందిన మహాలక్ష్మి(19), రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని బొమ్మలగుడి సమీపంలో ఉంటున్న ఊపుటల్లి వేణుగోపాల్(28)తో పెద్దల సమక్షంలో గతేడాది ఆగస్టులో వివాహం జరిగింది. వేణుగోపాల్ తాగుడుకు బానిసగా మారి భార్య బంగారు నగలను అమ్ముకున్నాడు. కొంత బంగారాన్ని ఆమె పుట్టింట్లో దాచగా.. మిగతా 2లో

# మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా నూతన పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ అధ్యక్షతన, మియాపూర్‌లో ఎస్సీ మోర్చా మియాపూర్ డివిజన్ నూతన పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,జిల్లా సెక్రటరీ పారునంది మాణిక్ రావు నూతన సభ్యులను నియమించారు. నూతనంగా ఏర్పడిన ఎస్సీ మోర్చా డివిజన్ పూర్తిస్థాయి కమిటీ సభ్యులు సదుల ప్రశాంత్, రాగిణి కృష్ణ కుమార్, పత్తి మహేష్, గొల్లకుంట మహేందర్, పాశ్వాన్ రాహుల్, కళ్లెం భాస్కర్, కడమంచి నరేష్, బావురి సురేష్ కుమార్, సల్ల మచ్చ గిరి, కడమంచి శ్రీను, సల్ల భాష, బావురి పప్పారాం, కొండపల్లి సమ్మయ్య, సిరిపాటి ప్రశాంత్, తూర్పాటి మచ్చ గిరి, మోతే సంపత్, సిరిగిరి కనకరాజు, కడమంచి సోమయ్య, బావురి ప్రేమా రామ్, కళ్లెం ఫకీర్, బావురి నేకారాం, చల్ల ప్రభాస్, కడమంచి రాములు, కడమంచి భాస్కర్, కళ్లెం బాబు, కళ్లెం శివ, కడమంచి కార్తీక్, కడమంచి నాగార్జున, సిరిగిరి రమేష్, కళ్లెం యాదగిరి, పత్తి రవి, కడమంచి మహేష్, చల్ల వీరస్వామి లు నియామకం అయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు, ఎస్సీ వర్గాల అభివృద్ధి, బలమైన నాయకత్వం కోసం కొత్త కమిటీ బృందం కృషి చేస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజేందర్ సింగ్, నాగులు, శ్రీనివాస్, గుండె గణేష్ ముదిరాజ్, ప్రభాకర్, శివారెడ్డి, జయమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో నిలిపేందుకు కృషి

● పద్మారావు గౌడ్

● ఎస్.ఆర్.వీ. మల్టీ స్పెషాలిటీ మెగా ఉచిత వైద్య శిబిరం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు ఉచితంగా మంచి వైద్యాన్ని అందించేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ ఎస్.ఆర్.వీ. మల్టీ స్పెషాలిటీ క్లినిక్ లో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పద్మారావు గౌడ్ ప్రారంభించి, ఉచితంగా మందులను రోగులకు అందించారు. ఈ సందర్భంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ రోగులకు వైద్య పరీక్షలు, ఖరీదైన మందులు కూడా పూర్తిగా ఉచితంగా ఈ శిబిరంలో అందించేలా ఏర్పాట్లు జరిపామని జరిపామని తెలిపారు. కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మిలాద్ -ఉన్ - నబీ పండుగ ఊరేగింపు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు కార్యక్రమం ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పాత బస్తీతోపాటు జంట నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్గనైజర్లు ప్రత్యేకంగా స్వాగత వేదికలు ఏర్పాటు చేసి,ఊరేగింపుకు ఘన స్వాగతం పలికారు. ఆకు పచ్చ జెండాలతో పరిసరాలు,యువకుల నినాదాలతో నగర పరిసర బస్తీలు మారుమ్రోగాయి. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్,ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్,ఎస్.బి.,ఇంటెలిజెన్స్ పోలీసు అధికార,సిబ్బంది, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,ఏ.ఆర్.పోలీసు బలగాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా జోన్ల డి.సి.పి.ల పర్యవేక్షణలో ,డివిజన్ల ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు.

# బోరబండలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు





బోరబండ, మేజర్‌న్యూస్ : మిలాద్-ఉన్-నబి వేడుకలు బోరబండ డివిజన్ పరిధిలోని స్వరాజ్‌నగర్, మమ్మదీయ-ఈ-మజీద్ నుంచి వీకర్ సెక్షన్, ఎన్ఆర్ఆర్ పెరం సైట్-3, సైట్-2, బంజారా నగర్, బోరబండ బస్‌స్టాప్ మీదుగా తరలి వచ్చిన ముస్లిం సోదరులకు కుల- మతాలకు అతీతంగా, గంగా జమున తెహజీబ్‌కి నిదర్శనం, ఆదర్శం. బోరబండ పలు దేవాలయల పండితులు, క్రిష్టియన్ మత పెద్దలు ర్యాలీకి స్వాగతం పలికి ముస్లిం మత పెద్దలకు (ఇమామ్‌లకు ముస్లిం సోదరులకు ఎస్ఆర్‌టి నగర్ స్వాగత వేదిక వద్ద బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానాతో పాటు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి రమ్మోహన్, డివిజన్ నాయకులు, పలు బస్తీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మత పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, నారాయణి నాట్యాలయ గురువు సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, షణ్ముఖ, కౌతం, జతిస్వరం, శబ్దం, దేవి కీర్తనం, రామ భజన, కీర్తనం, కృతి, తిల్లాన, మంగళం అంశాలను ఉర్విజ, సోమా , అవ్య, పార్వతి, యోహానా, హర్షిత రెడ్డి, రుచిత, శ్రీ చందన, భవ్య, పద్మ ప్రదర్శించి మెప్పించారు.

# మ్యూజికల్ ఈవెంట్



పద్మశ్రీ మ్యూజికల్ ఈవెంట్ త్యాగరాయ గానసభలో జరిగింది.గాయని బుర్రా పద్మ శ్రీ నిర్వహణలో ఈ వేడుక జరిగింది. మధురమైన స్వర కేళీ వినోదం జరిగింది. డా.మంగళంపల్లి స్వర్ణ లక్ష్మి ప్రియ శ్రీ సంతోష్ నవీన్ తదితరులు పాటలను పాడారు.: **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# అల్లాపూర్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు



**మొదటి పేజీ తరువాయి :**ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సఫ్దార్‌నగర్ నుంచి ప్రారంభించిన ఊరేగింపు బోరబండ వరకూ సాగి గాయత్రీనగర్ పద్మావతి గనర్ ప్రాంతాల్లో ర్యాలీ సాగింది. భక్తులు మతపరమైన నినాదాలు చేస్తూ, ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా జరిగేలా అల్లాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటరెడ్డి భారీ భద్రత ఏర్పాటు చేసి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సఫ్దార్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు హబీద్, రఫీక్, సలీం, ఇక్బాల్, అక్బర్, కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరకట్నం కోసం భార్యపై దాడి





**మొదటి పేజీ తరువాయి :**వాటిని తెమ్మని భార్యను వేధిస్తున్నాడు. దీంతో ఈ ఏడాది జూలై నెలలో నాగోల్ పోలీస్ స్టేషన్‌లో భార్య మహాలక్ష్మి ఫిర్యాదు చేసింది. పోలీసులు వారిద్దరినీ కౌన్సెలింగ్ సెంటర్‌కి పంపారు. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినా వేణుగోపాల్ తీరు మారలేదు. కాగా, ఆదివారం బంధువుల ఇంటి గృహ ప్రవేశానికి వెళదామని భార్య కోరగా ఆమెతో వేణుగోపాల్ గొడవపడి, కోపంతో బ్లేడు తీసుకొని ఆమె గొంతు కోశాడు. గమనించిన స్థానికులు ఆమెను ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతోంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో నిందితుడు వేణుగోపాల్ ను నాగోల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, బాధితురాలి కుటుంబ సభ్యులు ఎవరూ రాకున్నా మహాలక్ష్మికి అత్యవసర చికిత్స చేస్తున్నట్లు సుప్రజా ఆస్పత్రి యాజమాన్యం పేర్కొన్నారు.

# దేశ సమగ్రతను కాపాడుదాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: వామపక్ష శక్తులు ప్రతిఘటించి, దేశ సమగ్రతను రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని కాపాడదామని కోట రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ కీసర నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీతారామయ్య చూరి ఆశయ సాధన అంటే వామపక్ష సెక్యులర్ శక్తుల ఐక్యతతో మతోన్మాద శక్తులను ప్రతిఘటించి సెక్యులరిజం కాపాడటం అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సూర్యకాంతి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు చింతపల్లి కృష్ణయ్య, నరహరి మల్లేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంట పండుగలు

**మతసామరస్యానికి ప్రతీకలు**

**పురాణ ఫుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్**

చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తిలో జంట పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని పురాణ ఫుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ తెలిపారు మిలాద్ ఉనబి పురస్కరించుకొని ఆదివారం పాత బస్తి పురాణపుల్లో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పాతబస్తీ నిలియంగా మారిందని ఆయన కొనియాడారు ఇరువర్గాల పండుగలు బోనాలు గణేష్ లతో పాటు మిలాన్తున్న బి పర్వదినాలను ఇరు వర్వర్గాల వారు కలిసిమెలిసి జరుపుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మజిలీసు నాయకులు అభిషేక్ రాజ్ సెక్సే నా అంజద్ ఖాద్రి. నవాజ్ . నర్సింగ్ రావు సునీల్ కుమార్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా నెరవేర్చుకోవాలని తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి రామన్న విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ లో రాష్ట్ర నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య సలహాదారులు నట్టి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి బందేల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షురాలు చిలుమెల సుజాతలతో కలిసి ఆయన మాట్లాడారు. పోడు, పంచరాయి ,లావణ్య, ఎక్సాల్ పట్టా భూములు పేదలకు పంచి, శాశ్వత పట్టాలు ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ భృతి కల్పించి, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని అన్నారు. జిహెచ్ఎంసి ,మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా మార్చి నెలకు రూ . 30 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలకు 200 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి మరో రూ .10 లక్షలు అందించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతన్నలకు యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని, దైద సాగర్ , ఆల్వాల్ వెంకన్న , ఏసు పాదం, మల్లేష్ వెంకన్న, నర్సింగరావు, ఉప్పల పద్మ, రజిత, చిన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# దీన్ దయాళ్ నగర్‌లో నత్తతో పోటీ పడుతున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులు

## ఈ పనులను వేగవంతం చేయండి - -అధికారులు, కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ కాలనీలో నెలల తరబడి నత్తతో పోటీ పడుతున్న ఆర్ సీ సీ పైప్ లైన్ పనులను ఇకనైనా వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె, దీన్ దయాళ్ నగర్ రోడ్ నెంబర్ 4 లో చేప ట్టిన ఆర్ సీ సీ పైప్ లైన్ పనులను ఏఈ మధురిమతో కలిసి పరిశీలించారు. ఈ సం దర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ కాలనీలో ఆర్ సీ సీ పైప్ లైన్ పనులలో ఎందుకు జాప్యం జరుగుతున్నాయని ప్రశ్నించారు. కాలనీలో 9 నెలలుగా ఈ పనులు కొనసాగుతున్నాయని, రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. ఇకనైనా ఈ పనులు నాణ్యత ప్రమాణాలతో శరవేగంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. కాలనీలో రోడ్లు బాగా దెబ్బ తిన్నాయని, ఈ పనులు పూర్తి అయి తే, వెంటనే సీసీ రోడ్లు వేయా ల్సి ఉంటుందని, వేగం పెంచాలని కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ ఏఈ, కాంట్రా క్టర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి సీనియర్ నాయకుడు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, వెంకటేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎరుకల జాతి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

## తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల జాతి సంక్షేమానికి ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం, ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్బాగు ప్రెస్ క్లబ్లో రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తమ 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఎరుకల ఆత్మగౌరవ భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ .5.5 కోట్లు కేటాయించి పూర్తి చేయాలని, రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని తమ జాతికి కల్పించి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎరుకల జాతిలో ఉత్తమ ప్రతిభను కనపరుస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. జనగాం జిల్లాకు చెందిన ఇంటర్ చదివే సౌమ్యకు రూ . 20వేల నగదు, నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న సోనీ కి లాప్టాప్, టేబుల్ టెన్నిస్ లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఇద్దరు విద్యార్థులకు రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులో కూడా అండగా నిలుస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ సదానందం, రిటైర్డ్ ఏసిపి ఆర్ రంగయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, వనం రమేష్, కోనేటి రాజు, కింసారం నాగులు, శ్రీరామ ఆనంద్, కేతిరి రాజశేఖర్, కూరాకుల శ్రీనివాస్, పాత పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు

**GENERAL BODY MEETING NOTICE**

Telugu Cine Workers Cooperative Housing Society was decided to conduct the General Body meeting Will be held on Date.28-09-2025 Sunday at 10.30 A.M. at Dr. M. Prabhakar Reddy "Chitrapuri Colony " Primises. Hence, all the Members of the Society are requested to attend the General Body Meeting. Without fail, along with their Society ID cards.

Thanking you,
(P. SATYANARAYANA DORA), SECRETARY,
TELUGU CINE WORKERS CO OPERATIVE HOUSING SOCIETY LTD.

**ANWARUL ULOOM COLLEGE FOR COMPUTER STUDIES**

Approved by **AICTE**, Affiliated to **Osmania University** & Recognized by **Govt.of TG**.
**New Mallepally Hyderabad** 500001. (**Muslim Minority Institution**)

**ADMISSIONS NOTIFICATION**

**For category "B" Seats (Management Quota)**

| Course | Total Intake | "B" Category |
|---|---|---|
| MBA | 60 | 18 |

Admissions will be made on merit in order of preference as per Telangana State Norms. Application can be obtained and submitted from the college campus on all working days from **15/09/2025** to **01/10/2025** on payment of **Rs.1000/-** towards application and registration between **10 am to 4 pm.** Further Details Contact: **778060664,9885062290**

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఆప్ నేతలు

● దేశభక్తి ఉంటే ఇండియా, పాకిస్తాన్ ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌ను రద్దు చేయాలి : డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ ● ఇండియా పాకిస్తాన్ ఆసియా కప్పు మ్యాచ్ ను బైకట్ చేయాలి .. ఆప్ పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇండియా, పాకిస్తాన్ తో ఆసియా కప్ మ్యాచ్ కు అంగీకరించడం అంటే మోడీ యావత్ భారత ప్రజల దేశభక్తిని తాకట్టు పెట్టడమే అవుతుందనీ ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జగ్జీవన్ రావు విగ్రహం ఎదురుగా చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమిత్ షా కొడుకు జయశాకోసమే ఇండియా పాకిస్తాన్ ఆసియా కప్ మ్యాచ్ నిర్వాహన జరుగుతుందని వెల్లడించారు.పహల్గాం దాడికి పాల్పడిన ఘటనపై మోడీ చర్యలు శూన్యమని, దాడులకు పాల్పడిన వారిని పట్టుకోవడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. పహల్గాం దాడి అనంతరం చర్యల విషయంలో ప్రధాని మోడీ మాటలు కోటలు దాటగా, చర్యలు మాత్రం శూన్యంగా ఉన్నాయని చెప్పారు. దాడిలో 22 మంది మహిళల సింధూరాలు చెరిపేశారు. ఆనాడు ప్రధాని మోడీ చేసిన ప్రతిజ్ఞ ఇప్పటికీ నెరవేరలేదని గుర్తు చేశారు.సింధు నీటి జలాలను నిలిపివేసి, ఇప్పుడు క్రికెట్ పోటీలకు అనుమతి ఇవ్వడం మోడీ ద్వంద నీతికి నిదర్శనంగా విమర్శించారు. ఈ మ్యాచ్ తో దేశ ప్రజలను మోడీ అవమానిస్తున్నారనీ చెప్పారు. ఎన్నికల లబ్ధికోసం, రాజకీయ పబ్బం కోసం మోడీ ప్రభుత్వం దేశభక్తి, దైవభక్తి పేరిట రాజకీయాలు మానుకోవాలనీ హితవు పలికారు. జాతీయతా భావం దేశభక్తి ఉంటే వెంటనే క్రికెట్ ను రద్దు చేయాలి. ఇండియా పాకిస్తాన్ క్రికెట్ పోటీలకు అంగీకరించడం అంటే భారత పౌరులను తలవంచుకునేలా చేయడమే అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతలు బుర్రా రాములు గౌడ్, విజయమాల్లంగి, మహమ్మద్ మాజీద్, హేమ సుదర్శన్ జిల్లోజు, సుధారాణి , రమ్య గౌడ్, సనూజ్ యాదవ్, అహసన్, శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ శ్రీనివాస, ఎస్ ఎన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, అజీమ్ బైగ్, లియాఖత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE – CUM- CHIEF JUDICIAL MAGISTRATE, AT MALKAJGIRI**
**S.O.P. No. 32 OF 2025**

BETWEEN:
**Vemuri Smitha Nageshwara Rao** & anr .. Petitioners
**And**
**Post Office,** Srinagar Branch & anr ...Respondents
To,
**All Concerned ...R2**
Sir/Madam/s,

Take notice that the petitioners filed the above OP seeking Succession Certificate declaring the petitioners as the only surviving legal heirs to the late Pemmaraju Maheshwar who died intestate on 12.05.2025 as entitled to succeed to the amounts lying in the account of Post Office, Srinagar Colony branch lying in the name of late Pemmaraju Maheshwar being at Rs. 1,49,483/- among other reliefs. The hon'ble court directed the petitioners to take out publication to serve notice against all concerned for appearance on **09.10.2025 at 10:30 am** either in person or through counsel, duly instructed, who are interested to oppose or support the claim of the petitioners else, the matter will be heard on merits and decided based on the material available on record.

**( BY ORDER OF THE COURT )**
**ERANKI PHANI KUMAR,**
ADVOCATE
#101, Ground Floor,
Xeno Summit Apartments, Jaihind Enclave Road, Madhapur, Hyderabad-500081. **Cell: 9848048935**

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, C.C.C., AT HYDERABAD
O.S. No. 3485 of 2025

Between:
T. Bala Murali Krishna 86 Others ...Plaintiffs
AND
The Tahsildar, Amberpet Mandal Revenue Office, & All Concerned. ...Defendants
To
THE ALL CONCERNED D-2

Please take notice that the Plaintiffs filed the above suit to declare them as Legal Heirs of Late Smt. T.Kusuma Kumari, in which the Hon'ble Court has directed for issuance of paper notice to ALL CONCERNED (D-2). Thus if anybody having objections in the above matter are hereby called to attend the Hon'ble Court on 23-09-2025 at 10.30 A.M. in person or through Counsel, without fail, otherwise the matter would be decided as per law.

By Order of the Court.
Sd / -
K.S. PHANI BHASKAR
ADVOCATE
Off: I Floor, H.No. 4-3-148/1, Pillar No. 122, Attapur, R.R. Dist.
(M): 9848138990, 7989606882

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.S.No.676 of 2025

Between:-
1). Bodu Anasuya W/o. Late B. Narsing Rao, Age: 69 years, Occ: House wife, R/o. H.No.9-9-58, Reddy Colony, Champapet, Hyderabad. 2). B. Srinivas Rao S/o. Late Bodu Narsing Rao, Age: 51 years, Occ: Business, R/o. Plot No.177, Hanuman Nagar, Opp TKR Bus Stop, Meerpet, Saroornagar, Ranga Reddy District - 97. 3). Alishetty Vani D/o. Late Bodu Narsing Rao, W/o. Alishetty Narsing Rao, Age: 49 years, Occ: House wife, R/o. 1-79/1, Vivek Nagar Colony, Jillalguda, Saroornagar, Meerpet, Ranga Reddy District - 97. 4). Bodu Krishna Rao S/o. Late Bodu Narsing Rao, Age: 47 years, Occ: Private Employee, R/o. 8-14-60/HN/175 South Part, Road No.14B, Hanuman Nagar, Near TKR Engineering College, Meerpet, Saroornagar, Ranga Reddy District - 97. 5). Bodu Srikanth S/o. Late Bodu Narsing Rao, Age: 45 years, Occ: Business, R/o. 8-14-60/HN/175 South Part, Road No.14B, Hanuman Nagar, Near TKR Engineering College, Meerpet, Saroornagar, Ranga Reddy District - 97. ...Plaintiffs.
and
1). The Tahsildar, Mandal Revenue Office, Saroornagar, Ranga Reddy District.
2). All Concerned. ...Defendants.
To, All concerned

Please take notice that the above Suit is filed by the Plaintiffs to declare them as Legal heirs of late Bodu Narsing Rao and the same is posted on 25-09-2025, if any person/s having any objection claims kindly appear either in person or through an advocate in the above said court at 10:30 am on the above said date 25-09-2025 as otherwise the matter will be decided accordingly.

//BY THE ORDER OF THE COURT//
KAMTALA SREENIVAS & K. SAI KRISHNA
Advocates, 0/o. H.No.11-6-141 (6-35 old), Pochammabagh Colony, Saroornagar, Hyderabad -35, Cell: 9440129813
Counsel for the Plaintiffs

# డివిజన్ అభివృద్ధి మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రూ. 1 కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.స్థానిక ప్రజలు విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించి కృషి చేస్తామన్నారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారి విమర్శలకు సరైన సమయంలో సమాధానం చెబుతామని... ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు సూచించారు. వర్షపు నీటి ప్రవాహం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని.. శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కాలయాపన చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరదనీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నీటి ప్రవాహం కోసం చర్యలు తీసుకున్నామన్నారు.చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సైతం వర్షపు నీరు ప్రవహించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండేందుకు ర్యాంపులు , అరువులు తొలగించాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి నాణ్యతతో చేపట్టాలని స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, విజయ్, ఖాసీం, కొండల్ రావు, శ్రీనివాస్ యాదవ్, వినోద్, కొండయ్య, రాజేష్, అంజయ్య, యాదయ్య, సుభాష్, రమణ, ఆంజనేయులు, సాయి రామ్, వినోద్, డేవిడ్, రాజు, ఆంజనేయులు, సురేష్, కిరణ్, మురళి, కుమారి, కృష్ణవేణి, సురేఖ, లక్ష్మి, స్థానిక బస్తీవాసులు, విద్యుత్ విభాగం సభ్యులు, వాటర్ వర్క్స్ విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరతతో తెలంగాణ రైతులను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమయానికి యూరియాను అందాఇంచడంలో విఫలమవ్వడం, ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించడం విషయంలో భారతీయ జన తా పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రైతులు రోజూ యూరియా కోసం కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి వేచిచూసినా.. ఆఖరుకు కొంతమంది ఖాళీ చేతులతోనే వెళ్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో రైతులు రాజులాగా జీవిస్తున్నారని చెబుతున్నారు. వాస్తవం ఏమిటంటే, రైతులు తమ పంటలకు ప్రాథమికంగా అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో అసమర్థంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అవసరానికి మించి యూరియా పంపిణీ చేసింది. అయినా రాష్ట్రంలో కృత్రిమ కొరతకు కారణం ఏంటనే దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా నిల్వల వివరాలను వెల్లడించి, నిల్వలను బ్లాక్ మార్కెట్‌కి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.


# కమాన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

## కార్పొరేటర్ రాగం శంకుస్థాపన




కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే కమాన్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై శంకుస్థాపన చేశారు.అనంతరం, స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పలు సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఆఫ్జల్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మహమ్మద్, సత్తార్, దినేష్, సుధాకర్, ముకేష్, అన్వర్, అబ్రర్, శేఖర్, వెంకటేష్, ముక్సిద్, అహ్మద్, మొసీన్, సయ్యద్, సతీష్, ఫయీమ్ స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నందకుమార్ యాదవ్ సతీమణిని పరామర్శించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , శేరిలింగంపల్లి రెయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ నివాసానికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతి భూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మచారి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేసారు. కాలనీవాసుల సమస్యలు ముఖ్యంగా సీసీ కెమెరాలు గురించి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సమస్యలను తెలుసుకొని త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని కిషన్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, శ్రీధర్, ఎల్లయ్య గౌడ్, భాను ప్రకాష్, మహేష్, హనుమంతు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్జాద్ హబీబ్ ప్రీమియం సెలూన్ న్యూ బ్రాంచ్ ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్జాద్ హబీబ్ ప్రీమియం సెలూన్ తన 9వ సెలూన్‌ను ఆదివారం ప్రగతినగర్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హీరోయిన్ దివి ముఖ్య అతిథిగా విచ్చేసి సెలూన్ న్యూ బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ బ్రాండ్లకు చెందిన ప్రొడక్ట్స్‌ను ఉపయోగించి, ప్రీమియం సేవలను సరసమైన ధరల్లో అందించి, కస్టమర్ ఫ్రెండ్లీ వాతావరణాన్ని కల్పిస్తుందని హీరోయిన్ దివి అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు మహేష్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్య నాటికల ప్రదర్శన..!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అమెరికా కామెడీ నాటికలను ప్రదర్శించారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు.మగపాత్రలేని నాటిక, యమసభ, భార్యాబాధితుల సంఘం, బావమ్మాయణం, సన్యాసి ఎందుకు నవ్వారు?-నాటికలను త్యాగరా యగానసభ వేదికపై ప్రదర్శించారు.,ఉప్పులూరి సుబ్బరాయశర్మలను సత్కరించారు.డా.వంగూరి చిట్టెన్ రాజు, డా.వంశీరామరాజులు అతిథులుగా పాల్గొన్నారు.వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించింది.

## డ్రైనేజీ మ్యాన్ హెూల్ పనులను పర్యవేక్షన



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్నగర్ ఆర్టీసీ కాలనీలో భూమి లోపల కుంగిన డ్రైనేజీ మ్యాన్ హెూల్ పనులను కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పర్యవేక్షించారు. ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ, వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీ ఫేస్ -2, ఆర్టీసీ కాలనీ, ఆర్టీసీ ఎక్స్టెన్షన్ నుండి వచ్చే డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ మాన్యువల్స్ పొంగుతుండడంతో దగ్గరుండి జలమండలి యంత్రాంగంతో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరమ్మత్తుల పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి మేనేజర్ రాజు, రాజేందర్ బాబు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్, రుక్మారెడ్డి, రమణ, గుర్రం బలరెడ్డి, యాదగిరి గౌడ్, పి.ప్రవీణ్ గౌడ్, కాలనీ వాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతపై జీరో జీఎస్టీ కావాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చేనేత రంగంపై కేంద్రం జీరో జీఎస్టీని ప్రకటించాలి చిక్కా దేవదాసు జాతీయ అధ్యక్షులు చేనేత వర్గాలు చైతన్య వేదిక కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్ర ఉత్పత్తులు, ముడి సరుకుల పై వెంటనే జీఎస్టీ ని పూర్తిగా తొలగించి జీరో జీఎస్టీ ప్రకటించి చేనేత రంగాన్ని కాపాడాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత దేశ సంస్కృతి, సాంప్రదాయ, వారసత్వ సంపదగా విరాజిల్లుతున్న చేనేత రంగం భారత దేశ మహిళలు కట్టుకొనె చేనేత చీరల మీద పద్దెనిమిది శాతం జీఎస్టీ ని కేంద్ర ప్రభుత్వం విధించడం మనేది చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని, ఈనెల 22 న జీఎస్టీ 56వ కౌన్సిల్ సమావేశంలో అమలు చేస్తున్న కార్యక్రమాన్ని విరమించుకోవాలని జీరో జీఎస్టీ ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి చిక్కా దేవదాసు విజ్ఞప్తి చేశారు. భారత దేశ వ్యాప్తంగా కోటి ఇరువై ఐదులక్షల కుటుంబాలు చేనేత రంగం మీద పనిచేస్తూ జీవనోపాధి పొందు తూన్న యని ఇప్పటికే దేశంలో నిరుద్యోగత ఉంది జీఎస్టీ ద్వారా మరింత నిరుద్యోగత పెరిగె అవకాశం ఉందని చిక్కా దేవదాసు అన్నారు. కార్ల కు,విలాస వస్తువు లకు, పెద్ద పెద్ద బహుళజాతి కంపెనీలకు జీఎస్టీ ని తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు తక్కువ పెట్టుబడులతో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికుల ను ను చేనేత పరిశ్రమను నాశనం చేసే కుట్రలో భాగమే జీఎస్టీ అని చిక్కా దేవదాసు ఆవేదన వ్యక్తంచేశారు. ఒక వైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వదేశీ ప్రభుత్వం,మెకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, అని గొప్పలు చెప్పుకొంటున్న కేంద్ర ప్రభుత్వం అన్ని చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ని విరమించుకోవాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని చిక్కా దేవదాసు హెచ్చరించారు.లక్ష్మి సుమలతా గీతా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## హిందీ దేశ సమగ్రతకు బలమైన పునాదిగా నిలిచింది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అధికార భాషగా హిందీ ఈ దేశ సమగ్రతకు బలమైన పునాదిగా నిలిచిందని పలువురు వక్తలు అన్నారు. బషీర్బాగ్ దేశోద్ధరక్ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్, తెలంగాణ హింది జర్నలిస్టు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హిందీ దివాస్ కార్యక్రమంను ఘనంగా జరిపరు. కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ ఛైర్మన్ రాజేశ్ కుమార్ అగర్వాల్, తెలంగాణ హింది జర్నలిస్టు అసోసియేషన్అధ్యక్షులు ఎంఎన్ఎస్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ప్రభుత్వ సలహాదారు హార్కర్ వేణుగోపాల్ రావు, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, రాష్ట్ర ప్రణాళిక కమిషన్ చైర్మన్ డాక్టర్ చిన్నా రెడ్డి, మాజీ ఎంపి వి. హనుమంతు రావు, కార్పొరేషన్ చైర్మన్లు అన్వేష్ రెడ్డి, తాహెర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం కులాలు, మతాల పేరిట ఈ దేశాన్ని విచ్చినం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయాలు పదవుల కోసం మాత్రమే అవసరం, కానీ కొందరు తమ పదవులను కాపాడుకోవడానికి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇది దేశ భవిష్యత్ కు మంచిది కాదు అని పేర్కొన్నారు.1949లో భారత రాజ్యాంగ సభ హిందీని దేశ అధికార భాషగా ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణ లౌకికవాదానికి పెట్టింది పేరని. అన్నారు. చాడవెంకటరెడ్డి మాట్లాడుతూ భాషలు, మతాలు వేరైనా మనమంతా భారతీయులమన్నారు. పరస్పరం గౌరవించుకుంటు కలిసి మెలిసి జీవించాలని, మార్వాడీలపై దాడులు సరికాదని ఆయన పేర్కొన్నారు. హార్కర్ వేణుగోపాల్ రావు, విశ్వనాథన్, వి.హనుమంతరావు, చిన్నారెడ్డిలు మాట్లాడుతూ, భాషలు, మాండలికాలకు వారధి హిందీ భాషే నని అన్నారు. అనేక భాషాలకు నిలయమైన మన దేశంలో అత్యధిక జనాభా మాట్లాడేది హిందీభాషా కావడంతోనే ఆనాడే దేశ అధికారిక భాషగా గుర్తించబడిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హింది జర్నలిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.సర్వర్ ఈకార్యక్రమంలో ప్రదిప్ సురానా, లక్ష్మినారాయణ రాఠీ, సిఎ మురళి మనోహర్ పలోడ్, బీమ్ అగర్వాల్, మహావీర్ అగర్వాల్, మధు సూదన్ సన్తాలియా, సురేశ్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.
హిందీ దివాస్ సందర్భంగా పలువురికి అవార్డులను ప్రధానం చేశారు. హిందీ మిలాప్ ఎడిటర్ వినయ్ వీర్ అవార్డును కవి, జర్నలిస్టు అర్విందా యాదవ్కు ప్రధానం చేశారు.అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు సదాశివ శర్మ అవార్డును మిథనైట్ రిపోర్టర్ డాక్టర్ చైతన్యసింగ్, విద్యారణ్య హరిబెలికే అవార్డును హిందీ కవి మీనా లలిత్ ముతాకు అందజేశారు.

## సేవాపక్ష ఉత్సవాలను జయప్రదం చేయండి

- బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి పిలుపు
- దీన్ దయాళ్ నగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో కార్యశాల



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీజేపీ కేంద్ర,రాష్ట్ర పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా, అదే విధంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పక్షం రోజుల పాటు వరుసగా తలపెట్టిన సేవా పక్ష ఉత్సవాలను జయప్రదం చేయా లని బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం 'సేవా పక్షం' కార్యక్రమం కన్వీనర్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ రోడ్డు నెంబర్ -7 లో జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ...ఈ నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవం, అదే విధంగా ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వ ర్యంలో సేవాపక్ష ఉత్సవాలు నిర్వహణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఈ కార్యక్రమాలలో ఉత్సా హంగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ నెల 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని వివిధ డివిజన్ లలో పార్టీ సూచించిన వివిధ కార్య క్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ నెల 17 న రక్తదాన శిబిరం, 18న చిత్రలేఖన పోటీ లు, 21 న నమో మారథన్, 25న దీన్ దయాళ్ జయంతి సందర్భంగా మొక్కలు నాటడం, 27న దివ్యాంగులకు సన్మానం, 28న విశిష్ట సేవలు చేసిన వారి సన్మానం, అక్టోబర్ 2న మహాత్మా గాంధీ, లాల్ బహ దూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాలు నిర్వ హణతో పాటుగా, ఖాదీ వస్త్రాలు కొను గోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, సేవా పక్షం కన్వీనర్ రమేష్ గౌడ్, విమోచన దినోత్సవం కార్యక్రమం కన్వీనర్ ఉడుత నవీన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి తేజ, కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, జిల్లా కన్వీనర్ లు, కో కన్వీనర్ లు పాల్గొన్నారు.

## వెంకటగిరి కార్యక్రమంలో పాల్గొన్న మాగంటి సునీత గోపీనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం అందించే సేవలు సంతృప్తికరంగా ఉంటాయని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ అన్నారు. ఆదివారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరిలో కుమార్తెలు మాగంటి అక్షర, మాగంటి దిశిరలతో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు,. నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ



యమునా విప్లవ కుమారులు గ్రంథావిష్కరణ త్యాగరాయ గానసభలో జరిగింది.చిమ్మపూడి ఫౌండేషన్ ఈ వేడుకను నిర్వహించింది.రిటైర్డ్ ఐ ఏ ఎస్ డా. కే వీ రమణా చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బైసాదేవ దాసు మౌనశ్రీ మల్లిక్ విశ్వైక పాలకోడేటి కృష్ణ మూర్తి - గ్రంథ రచయిత ప్రతాప వెంకట సుబ్బరాయుడు నిర్వాహకులు చిమ్మపూడి శ్రీరామ మూర్తి పాల్గొన్నారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మౌలాలిలో....ఘనంగా 'ఈద్ ఈ మిలాద్ ఉన్ నబీ జల్సా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈద్ ఈ మిలాద్ ఉన్ నబి జల్సా కార్యక్రమాన్ని ఆదివారం మౌలాలిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి చౌరస్తా వద్ద షర్బత్ పంపిణీ చేశారు. మౌలాలి చౌరస్తా వద్ద గత 12 సంవత్సరాల నుండి మిలాద్ ఉన్ నబి సందర్భంగా షర్బత్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షకీల్, నిర్వాహకులు నజీర్ ఖాన్, అబ్బాస్ ,ఐజాజ్ సామీ, షాకీర్ బాబా, మెహబూబ్, ఇంతియాజ్ అహ్మద్ ,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

**ఎంజె కాలనీలో....** మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీలోని మజీద్ ఈ మహమ్మదీయ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ జల్సా కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు సయ్యద్ విక్వార్ అహ్మద్, మహ్మద్ అబ్దుల్ రఫీక్, హఫీజ్ మహమ్మద్, నాసిర్ షరీఫ్, మరియు మహమ్మద్ అమర్ షరీఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. .ఈ సందర్భంగా ర్యాలీ (జులూస్) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి వేడుకలు

★ మహ్మద్ ప్రవక్త జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

★ కమిటి అధ్యక్షులు మహ్మద్ పాషామియా, ప్రధాన కార్యదర్శి టీ కాలేషా, మత పెద్దలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః విశ్వ మానవాళికి చిట్టచివరి ప్రవక్త అయాన మహ్మద్ ప్రవక్త జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ముస్లిం పెద్దలు అన్నారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను జవహర్‌నగర్‌లో ఆదివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అంబేద్కర్ నగర్ నుంచి బాలాజీనగర్ ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ చేపట్టారు. మసీదుల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ముస్లిం నిర్వహక పెద్దలు ఎండి నూరోద్దిన్ షారుక్ హుస్సేన్, ఆహ్మద్ పాషా, మథిన్, సయ్యద్‌లు మాట్లాడుతూ...ఎవరైతే మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విధంగా ధర్మ బద్దమైన జీవితాన్ని అనుసరిస్తారో వారే అత్యంత ఉత్తమమైన జీవితాన్ని చవిచూస్తారన్నారు. ప్రవక్త పుట్టినరోజు ప్రపంచానికే పర్వదినం లాంటిదని చెప్పారు. చెడును విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణయోగ్యమని తెలిపారు. వేడుక సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి ఎలాంటి ఘటనలు జరుగకుండా సీఐ సైదయ్య నేతృత్వంలో ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు చేపట్టారు. వేడుకల్లో పాల్గొన్న పోలీస్ అధికారులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఫారుక్, అబ్బు, అజామోహినోద్దిన్, జావీద్, సోహేల్, రఫిక్, ఫైజల్, సాదిక్, జలాల్, షేక్ ఇమ్రాన్, షాకీర్, ఖలీల్, యాకుబ్, కాజామోహినోద్దీన్, హమీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ రోడమేస్త్రి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహమ్మద్ ప్రవక్త జన్మదినన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముస్లిం ప్రజలు ప్రవక్త బోధించిన శాంతి, దయ, ఐక్యత వంటి విలువలను స్మరించుకుంటూ ముందుకెళ్లాలని కోరారు. ఇస్లాం మత వ్యవస్థాపకుడైన ముహమ్మద్ ప్రవక్త పుట్టినరోజున ర్యాలీ నిర్వహించి వారి సిద్ధాంతాన్ని, వారి సేవలను సమాజానికి గుర్తుచెయ్యడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులకు, ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ అబ్దుల్ సలీం, మహమ్మద్ ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ గౌస్ ఖాద్రి, మహమ్మద్ యునుస్ ఖాన్, ఎస్ కె నాయబ్రసూల్, షబ్బీర్, హాజీ అలీ కమిటీ మహ్మద్ రషీద్ సహబ్, ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల వస్త్ర వైభవానికి పట్టుచీర ప్రతిక.... ఇండియన్ సిల్క్ గ్యాలరీ బ్రాండ్ అంబాసిడర్ దీపికా దినేష్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్వదేశ వస్త్రాలను ఆదరించాలని ,మహిళల వస్త్ర వైభవానికి పట్టుచీర ప్రతిక అని ఇండియన్ సిల్క్ గ్యాలరీ బ్రాండ్ అంబాసిడర్ దీపికా దినేష్ అన్నారు. ఆదివారం శ్రీనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకూ కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట నిర్వహిస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్ కు సంబందించిన పోస్టర్ ని ఆమె ఆవిష్కరించారు. భారతీయ కళాత్మక నైపుణ్యానికి, నాణ్యమైన పట్టువస్త్రాలకు వేదికగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందన్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో అద్భుతశైలిగల పట్టు వస్త్రాలు లభిస్తామని, దసరా, దీపావళి పండుగలను పురష్కరించుకొనిఃఒ దేశంలో ప్రమఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు ఆయా ప్రాంతాల పట్టు వస్త్రాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ తెలిపారు.



## ఆపదలో ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి : నర్సారెడ్డి భూపతి రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆపన్న హస్తంలా నిలుస్తుందని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, దొమ్మర పోచంపల్లి శ్రీ సత్యసాయి కాలనీవాసులు మహమ్మద్ కలీంకి రూ.60,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి పాల్గొన్నారు.

# షర్బత్ పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మిలాద్ ఉన్ నబీ జల్సా కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం మౌలాలి చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ లు షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నజీర్, అబ్బాస్, సమీ, ఏజాజ్, మహబూబ్, సల్మాన్, శేఖర్, ఇంతి యాజ్, అహ్మద్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దిగ్గజ నేతలతో కలిసి నివాళులు అర్పించిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నేతలతో కలిసి జి రామన్ గౌడ్ నివాళులు అర్పించారు. బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి బూర్గుల విగ్రహానికి పూలమాలవేసి సేవలను గుర్తు చేశారు.గొప్ప సామాజిక సంస్కర్త, రాజ నీతజ్ఞుడు, బహుభాషా వేత్త అయిన బూర్గుల రామకృష్ణారావు సేవలు తెలుగు ప్రజలు మరువలేనివిగా కొనియాడారు . ఆయన వర్ధంతి రోజున విగ్రహానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకునే భాగ్యం లభించడం గొప్ప అవకాశం గా భావిస్తున్నానని రామన్ గౌడ్ అన్నారు.

## ప్రాచిన నాట్య ప్రక్రియను భవిష్యత్ తరాలకు అందించాలి

**మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి**

**ఘనంగా రవీంద్ర భారతిలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 14 : ప్రాచిన నాట్య ప్రక్రియను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జై జవాన్ జై కిసాన్, గ్లోబల్ ఈవెంట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సముద్రాల వేణుగోపాల్ చారి పాల్గొని ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాట్య కళ అద్భుతమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. నాట్యం చేయడం వల్ల ఆరోగ్యంగా, ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. జై జవాన్ జై కిసాన్ ఆధ్వర్యంలో అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం గురువులకు గురు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు లయన్ డా. రమణారావు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాసు తేజావత్, చక్కిలం అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ చక్కిలం సుధాకర్, ప్రముఖ సినీ నటి కావ్య, మూవీ ఆర్టిస్ట్ (జబర్దస్త్ ఫేమ్)మాస్టర్ నేహంత్, నాట్య గురువులు సరిత రమణి జంధ్యాల, డి. జయలక్ష్మి శ్రీనివాస్, జయలక్ష్మి, శ్రేష్టలూరి గాయత్రి సుమద్యుతి, శృతి, పద్మజ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్రాంగ్‌కు కొత్త బ్రాండ్ అంబాసడర్ ఇబ్రాహీం అలీ ఖాన్




హైదరాబాద్ మెజార్ న్యూస్ : భారతదేశ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన ఫ్యాషన్ బ్రాండ్ వ్రాంగ్ , బాలీవుడ్ నటుడు ఇబ్రాహీం అలీ ఖాన్‌ను తమ కొత్త బ్రాండ్ అంబాసడర్‌గా ప్రకటించింది. క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీతో పాటు ఇప్పుడు ఇబ్రాహీం కూడా వ్రాంగ్ బ్రాండ్ ముఖచిత్రంగా నిలుస్తారు.ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన టిఎంఆర్‌డబ్ల్యూ భాగస్వామ్యంతో నడుస్తున్న వ్రాంగ్, ఈ సందర్భంగా హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఆవిష్కరించింది. 45,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ దుకాణం, దేశవ్యాప్తంగా ఉన్న 200కిపైగా పెద్ద రిటైల్ స్టోర్లు, డిజిటల్ మార్కెట్ విస్తరణతో వ్రాంగ్‌ను భారతదేశ అగ్రగామి బ్రాండ్లలో ఒకటిగా నిలిపింది. 2014లో ఆవిర్భవించిన వ్రాంగ్, “ఎవరి వెంటైనా వెళ్లొద్దు ప్రతి విషయంలో ప్రశ్నించు” అనే తన తత్వంతో యువతను బలంగా ఆకర్షిస్తోంది. స్టైలిష్ డిజైన్లు, అత్యుత్తమ నాణ్యత, స్వీయ వ్యక్తీకరణకు అవకాశం కల్పించడం వల్ల ఈ బ్రాండ్ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా వ్రాంగ్ సహ వ్యవస్థాపకులు అంజనా %డ% విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ “ఇబ్రాహీం అలీ ఖాన్ వ్యక్తిత్వం మా బ్రాండ్ ఆత్మస్ఫూర్తికి అద్భుతంగా సరిపోతుంది. ఆయన సహజమైన ఆకర్షణ, ఉత్సాహం, యువతను అనుసంధానించే శక్తి వ్రాంగ్‌కు కొత్త ఊపునిస్తుంది. హైదరాబాద్ మా కోసం ఎప్పుడూ ప్రత్యేకం, అందుకే ఈ ప్రకటనను ఇక్కడ చేయడం ఆనందంగా ఉంది” అన్నారు. ఈవెంట్‌లో ఇబ్రాహీం వ్రాంగ్ కొత్త వింటర్ వేర్ కలెక్షన్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా, బ్రాండ్ తొలిసారిగా ఫుట్‌వేర్ విభాగంలోకి అడుగుపెడుతూ ‘వ్రాంగ్ కాక్‌టైల్స్’ పేరుతో ప్రత్యేకంగా యువత కోసం రూపొందించిన కొత్త షూ కలెక్షన్‌ను విడుదల చేశారు. నటుడు ఇబ్రాహీం అలీ ఖాన్ మాట్లాడుతూ “వ్రాంగ్ తో నా అనుబంధం సహజంగానే అనిపిస్తోంది. ఈ బ్రాండ్ నిజమైన తనాన్ని, స్వచ్ఛతను ప్రతిబింబిస్తుంది. నేను కూడా ఫ్యాషన్‌ను అదే విధంగా అనుసరిస్తాను. ఈ ప్రయాణంలో భాగమవ్వడం పట్ల ఎంతో ఆనందంగా ఉంది” అని తెలిపారు

# 18న రవీంద్రభారతిలో టియస్సార్ పుట్టినరోజు వేడుకలు

## వాసురావు, కసిరెడ్డి, గుమ్మడి, ప్రధాన అర్చకులకు సత్కారాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : ప్రముఖ రాజకీయవేత్త కళాబంధు డా. టి. సుబ్బరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఈనెల 18వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు టియస్ఆర్ ఆధ్యాత్మిక కళా పరిషత్ కార్యనిర్వాహణా కార్యదర్శి డాక్టర్ ఎం.కె.రాము తెలిపారు. టి. సుబ్బరామిరెడ్డి ఆధ్యాత్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆదివారం ఆయన వివరించారు. పూర్వ రాజ్యసభ సభ్యులు టిఎస్సార్ పుట్టినరోజు వేడుకలను ఆధ్యాత్మిక సాంస్కృతికోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టియస్సార్ పుట్టినరోజు సందర్భంగా గత కొన్నేళ్లుగా వందలాది ప్రముఖులను సత్కరించిన ఆయన ఈసారి సంగీత రంగం నుంచి ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి వాసురావు (చెన్నై), సాహిత్య రంగం నుంచి ఆచార్య డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, రంగస్థలం నుంచి కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ లను ప్రత్యేకంగా సత్కరిస్తున్నట్లు వివరించారు. ఆధ్యాత్మిక స్ఫూర్తిని ఇచ్చేందుకు భారతదేశంలోని ప్రధాన దేవాలయాలు తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం, సింహాచలం, మధుర, షిరిడి తదితర దేవాలయాల ప్రధాన పురోహిత అర్చకులను సన్మానించనున్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ సంగీత దర్శకుడు వై.శ్రీనివాస్ యాదవ్ బృందం అన్నమాచార్య కీర్తనలు, కూచిపూడి నాట్య గురువు రేణుకా ప్రభాకర్ శిష్యుల నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో ప్రముఖ సినీ నటులు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం, జయసుధ తదితరులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమానికి కళాభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాల ఏర్పాటుకై బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్‌గౌడ్‌ను కలిసిన లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ప్రాంగణంలో తెలంగాణ బార్ కౌన్సిల్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్‌గౌడ్‌ను తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అఖిల భారతీయ న్యాయవాద సంయుక్త ఆదివాక్త మంచ్ ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి మర్యాద పూర్వకంగా కలిసి న్యాయవాదుల యొక్క సమస్యస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రక్షణ చట్టాల ను ఏర్పాటు చేసే విధంగా బార్ కౌన్సిలర్ తెలంగాణ నుంచి చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు రక్షణ పరమైనటువంటి చట్టాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా నారాయణపురంలో ఉచిత న్యాయ విజ్ఞాన సలహా కేంద్రం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించామన్నారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్‌గౌడ్ మాట్లాడుతూ నర్రి స్వామి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే సామాజిక కార్యకర్తగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీమన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు సీనియర్ న్యాయవాదులు డివిల్ పాండు, నాగుల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి వర్మ, పద్మారావు, ఓంప్రకాష్ యాదవ్, సుదర్శన్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకులు, అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదంకు ఘన సత్కారం – పురస్కారం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు, సామాజిక సేవకులు కౌలె జగన్నాదంకు ఘన సత్కారం జరిగింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ అధ్యక్షులు పోలోజు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సమాజ సేవా కళాకారులు, ప్రతిభా వంతులను గుర్తించి విశ్వకర్మ జాతీయ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అందులో భాగంగానే విశ్వకర్మల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న సామాజిక సేవకులు కౌలె జగన్నాదంను సత్కరించి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతికృష్ణ, మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచార, అద్దంకి కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, మహిళా ప్రధాన కార్యదర్శి బాగ్యరేఖ తదితరురలు పాల్గొన్నారు.

## ఔసుధ మొక్కలు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం : ఎన్ఐఐఎంఎచ్




ఎల్బీనగర్, మేజర్ న్యూస్: నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల దిల్సుక్ నగర్ లో ఔసుధ మొక్కలు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం. భారత ప్రభుత్వం వారి ఆయుష్ మంత్రిత్వ శాఖలోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తుకు చెందిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డి అన్నారం లో 10వ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని, ఆదివారం వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల లో ఔషధ మొక్కలు, పోషకాహారం పై వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ డాక్టర్ జిపి ప్రసాద్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మానే మాట్లాడుతూ, ఆయుర్వేద గ్రంధాలలో పేర్కొన్న నియమాలు ప్రకారం రోజు తీసుకునే ఆహారంలో ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి వాటి ఉపయోగాలు గురించి,విద్యార్థులకు వివరించారు.వృక్షశాస్త్రధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, రోజువారి జీవితంలో ఉపయోగించే ఔషధ మొక్కలు గుర్తింపు వాటి యొక్క ఔషధాలు ఉపయోగం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఋతు చర్య,దినచర్య, మధుమేహం, ఆహార సేవనం మొదలైన ఆయుర్వేద కరపత్రం కరపత్రలను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వర రావు కి ఇతర ఉపాధ్యాయులకు లైబ్రేరియన్ శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

## పిల్లలకు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలి

### పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : పిల్లలకు చిన్నతనం నుంచే సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు. కూచిపూడి కళాక్షేత్రం 3వ వార్షికోత్సవ వేడుకలుబిర్లా సైన్స్ మ్యూజియంలోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోలేటి దామోదర్ గుప్త పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసుధ మాగంటి కూచిపూడి కళాక్షేత్రం స్థాపించి అనేకమంది కళాకారులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాసు తేజావత్, అసోసియేట్ ప్రొఫెసర్ రత్నశ్రీ సుధాకర్, జబర్దస్త్ ఫేమ్ సునామి సుధాకర్, భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు లయన్ రమణారావు, కూచిపూడి కళాక్షేత్రం అధ్యక్షురాలు వసుధ మాగంటి తదితరులు పాల్గొన్నారు.



దివంగత జూబ్లీహిల్స్ నేత మాగంటి గోపీనాథ్ అన్న మాగంటి వజ్రనాథ్, వారి తల్లి మహనంద కుమారి కలిసి మాజీ మంత్రి , ఎమ్మెల్యే తన్నీరు హరిశ్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా జూబ్లిహిల్స్ బై ఎలక్షన్స్, నియోజకవర్గంలోని సమస్యలపై ఆరా తీశారు..నాయకులను కార్యకర్తలను కలిపుకుని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని హరీష్ రావు సూచించారు. **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దేశ అభివృద్ధి సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు బిజెపి రాష్ట్ర నూతన కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల పేద మద్దతు ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసేందుకు కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి ఆదివారం జి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి పదవి వచ్చేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వారితో మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పదవులకు న్యాయం చేసేందుకు కమిటీ నేతలు అందరూ కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభవంతో పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి అధిక స్థానాలు గెలిచే విధంగా పార్టీ శ్రేణులు పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఒ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చేయకుండా రాష్ట్ర కార్యదర్శి పదవికి న్యాయం చేసే విధంగా నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి బిజెపిని బలపితం చేస్తానని చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ రామచంద్రరావు నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు


## మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి ప్రవక్త మహమ్మద్ : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తన బోధనలతో ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి ప్రవక్త మహమ్మద్ అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం ప్రవక్త మహమ్మద్ జయంతిని పురస్కరించుకొని 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో నిర్వహించిన మిలాద్-ఉల్-నబీ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బోధనలతో ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన గొప్ప బోధకులు ప్రవక్త మహమ్మద్ అని అన్నారు. అనంతరం వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకముందు కార్యక్రమ నిర్వాహకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, బిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎండీ.అజమ్, సయ్యద్ సాజిద్, మక్సూద్ అలీ, మహమూద్, సోహైల్, ఇబ్రహీం, అన్వర్, సల్మాన్, ఖదీర్, తాహేర్, శౌకత్ అలీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి దోహదపడుతుం దని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని నాగేశ్వరరావు కాలనీ లో నివాసం ఉండే భాస్కర్ రావు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, వారి ఆర్థికస్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించారు.స్పందించిన ఎమ్మెల్యే ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం తో, వారికి రూ. 2లక్షల రూపాయల ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరు అయింది. బాధిత కుమారుడు మనీష్ కి ఎల్ఓసీ ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు ప్రతిక్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ నుంచి ఫ్యాషన్ షో పోస్టర్ ఆవిష్కరణ




మాదాపూర్ మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ హైదరాబాద్ వారు ఈ నెల 20న నిర్వహించబోయే ఫ్యాషన్ షో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు , భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుండె గణేష్ ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ, "ఈ ఏడాది మా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వినూత్న డిజైన్ దుస్తులను ఫ్యాషన్ షో ద్వారా ప్రదర్శించనున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ఇది ఒక గొప్ప వేదిక. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాల సొబగులు కూడా ఈ కార్యక్రమంలో ఆవిష్కృతం కానున్నాయి" అని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గీతారామ్ యాదవ్, అకాడమిక్ ఇన్‌చార్జ్ భవాని, నందిని, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి సహాయ నిధి పొందడం ద్వారా ఎంతో మంతి పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్య భారం తగ్గుతుందని టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు తమ ఆర్థిక ఇబ్బందుల రీత్యా మధు యాష్కి ని సంప్రదించగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించారు. వనస్థలిపురంనకు చెందిన పారంద పావని కి 21వేల రూపాయలు, వియ్యపు సాంబశివరావుకు 21 వేల రూపాయలు, ఉడుముల సుధాకర్‌రెడ్డికి 60 వేల రూపాయలు, ఎల్బీనగర్‌కు చెందిన చౌకత్ సురేష్‌కు 60 వేల రూపాయలు, దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన శ్రీ దేవికి 58 వేల 5 వందల రూపాయలు, కర్మన్‌ఘాట్‌కు చెందిన జి. సతీష్‌కు 23 వేల రూపాయలు, వనస్థలిపురంనకు చెందిన సిర్సుల రాకేష్‌కు 60 వేల రూపాయలు, హయత్‌నగర్‌కు చెందిన లింగం శ్రీశైలం కు 30 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించిన యాష్కి గౌడ్ సదరు చెక్కులను ఆదివారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండోజు శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, శ్రీ పాల్‌రెడ్డి, చెన్నగోని రవీందర్‌గౌడ్, రమేష్, దాసరమోని శ్రీనివాస్, శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమర్రాజు -సినారే గజల్ పురస్కారాలు!!



ముషీరాబాద్ మేజెర్ న్యూస్ :కొమర్రాజు ఫౌండేషన్ సినారే గజల్ పురస్కారాలను ప్రధానం చేశారు.సూరారం శంకర్ కేసిరాజు కృష్ణ రస విహారి రాజ శేఖరుని శివ లక్ష్మి - లకు పురస్కారాలను ప్రధానం చేశారు.ఆచార్య గౌరీ శంకర్ ఎన్వీ రఘువీర్ ప్రతాప్ డా. నామోజు బాలా చారి అతిధులుగా హాజరయ్యారు.డా. కొమర్రాజు జ్ఞాన కుమార్ డా. గడ్డం శ్యామల నిర్వాహకులు ఈ వేడుకను నిర్వహించారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్



తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇండస్ట్రీయల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి జన్మదిన సందర్భంగా కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామినీ దర్శించుకున్నారూ. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి , ధర్మకర్తలు కొండ్రా సంతోష్ కుమార్, నారాయణ, దుర్గారెడ్డి, తోకటి కిరణ్ కుమార్ స్వాగతం పలికి స్వామి వారి చెంత ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, వేద పండితులచే ఆశీర్వచనము, ప్రసాదములు అందించారు..... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్...**

# శస్త్రచికిత్సలో కచ్చితత్వం, ఆధునికతపై దృష్టి

**- అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి**

**- ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ 2025**



హైదరాబాద్, సెప్టెంబర్ 14, 2025: శస్త్రచికిత్సలో కచ్చితత్వం, ఆధునికతపై దృష్టి సారించామని అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆర్థ్రోస్కోపీ సొసైటీ (హైదరాబాద్), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీఓఎస్), తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సహకారంతో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్‌లోని అపోలో ఇన్‌స్టిట్యూట్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో 9వ ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2025 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు సరైన శస్త్రచికిత్స నైపుణ్యాలు మెరుగుపరచడంలో భాగంగా నాలెడ్జ్, ప్రాక్టికల్ స్కిల్స్ పెంచేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ లో అందించబడే జ్ఞానంపై డెలిగేట్ల నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్నారు. ఎంతో మంది విద్యార్థులు తమ శస్త్రచికిత్స కచ్చితత్వాన్ని, నైపుణ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ఇది ఉపకరించిందని తెలిపారు. ఈ సంవత్సరం సమ్మిట్‌లో మోకాలు, హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరం లేకుండానే జాయింట్ సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృష్టి సారించామన్నారు. జాయింట్స్ మధ్య కార్టిలేజ్‌ను పునరుత్పత్తి చేసే నూతన సాంకేతికతలపై నిపుణుల చర్చలు జరిగాయన్నారు. ఇవి శస్త్రచికిత్స అవసరం లేని రోగులకు ఉపశమనం కలిగించే మార్గాలను సూచించాయని తెలిపారు. అదనంగా జాయింట్ మార్పిడి శస్త్రచికిత్స తప్పనిసరి అయిన సందర్భాల్లో రోబోటిక్ సహాయంతో చేసే శస్త్రచికిత్సల తాజా పురోగతులను పరిశీలించామన్నారు. వాటిని సంప్రదాయ పద్ధతులతో పోల్చి చర్చించామన్నారు. మా లక్ష్యం ఆర్థోపెడిక్ చికిత్సల్లో కొత్త పరిధులను విస్తరింప చేయడమన్నారు. ప్రతి రోగి వేగంగా కోలుకోవాలన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మిథిన్ ఆచి మాట్లాడుతూ ఆర్థోపెడిక్ చికిత్సల్లో అత్యాధునిక పురోగతులను ప్రత్యేకంగా చర్చించామన్నారు. జాయింట్ సమస్యల చికిత్సను కొత్తగా రూపాంతరం చేస్తున్న తాజా శస్త్రచికిత్సా విధానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్సల్లో రోబోటిక్స్ పాత్రపై అవగాహన, మోకాలి కార్టిలేజ్ గాయాలకు చికిత్స చేసే సింగిల్ స్టేజ్ విధానంపై మాట్లాడామన్నారు. ఇది ఆర్థ్రైటిస్ ప్రారంభాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాం. జాయింట్ ను కాపాడే అత్యాధునిక పద్ధతులు, భుజం శస్త్రచికిత్సలో కనిష్టంగా చొచ్చుకెళ్లే కీహోల్ విధానాలపై చర్చలు జరిగాయన్నారు. ఇవి రోగులకు మెరుగైన ఫలితాలను అందిస్తూ కొత్త ప్రమాణాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. రోబోటిక్ శస్త్రచికిత్స దీర్ఘకాలిక ప్రభావంపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నప్పటికీ, హిప్ రీప్లేస్‌మెంట్ సమయంలో కప్‌ను కచ్చితంగా అమర్చడం, తీవ్రమైన మోకాలి వక్రీభవనాలను నిర్వహించడం వంటి విషయంలో దాని ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రోబోటిక్ పరిష్కారాలు ఖర్చులను గణనీయంగా తగ్గించగల సామర్థ్యం కలిగి ఉండటమే కాక, కచ్చితమైన చికిత్సను అందించగలవన్నారు. దీంతో అధునాతన చికిత్స ఎక్కువ మంది రోగులకు అందుబాటులోకి వస్తుందన్నారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సల రంగాన్ని పూర్తిగా మార్చగలదన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ ఒక ప్రత్యేక విద్యా వేదికగా నిలిచిందన్నారు. ఆర్థ్రోప్లాస్టీ, ఆర్థ్రోస్కోపీ, కార్టిలేజ్ రిపేర్ వంటి రంగాల్లోని తాజా పురోగతులను నిపుణులు రూపొందించిన శస్త్రచికిత్స వీడియోల ద్వారా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశం.. వివిధ చికిత్స పద్ధతుల్లో నిపుణులైన ఉత్తమ వైద్యులను ఒక చోట చేర్చడం, భవిష్యత్ ఆర్థో సర్జన్లకు ప్రత్యేక శస్త్రచికిత్సా పద్ధతులపై శిక్షణ ఇవ్వడం అన్నారు. ఇక్కడ అందించిన ముఖ్యమైన పద్ధతుల్లో 'ఆర్థ్రోస్కోపీ' ఒకటన్నారు. ఇది కీహోల్ విధానంగా చేసి వ్యాధిని సరి చేయగలిగేలా, నొప్పిని తగ్గించగలిగేలా సహాయపడుతుందని తెలిపారు. కార్టిలేజ్ సంబంధిత చికిత్సలు, మోకాలి జాయింట్, హిప్ రీప్లేస్‌మెంట్ వంటి అధునాతన చికిత్సలను భారతదేశ ఆర్థోపెడిక్ చరిత్రలో ప్రపంచంలో మొదటిసారి ఇక్కడ ప్రదర్శించామన్నారు. ఒకే రోజులో ఒకే సమావేశంలో ఒకే హాలులో మొత్తం 42 'రిలీవ్ ఆర్థోపెడిక్ ప్రక్రియలను' చూపించామన్నారు. ఇది ఒక ప్రపంచ రికార్డు అన్నారు. మన దేశం నుంచి 200 పైగా ఆర్థోపెడిక్ వైద్యులు ఈ సమావేశానికి హాజరయ్యారని డాక్టర్ మిథిన్ ఆచి పేర్కొన్నారు.

# క్యాన్సర్ల గురించి అవగాహన పెరగాలి

**నేడు అంతర్జాతీయ లింఫోమా అవగాహన దినోత్సవం,**

**డా. పసల లక్ష్మీ ప్రియాంక, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్టు, కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచంలో అత్యంత సాధారణమైన క్యాన్సర్లలో ఒకటైన లింఫోమా గురించి అవగాహన పెంచడం కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 2004లో లింఫోమా కోలిషన్ అనే అంతర్జాతీయ సంస్థ ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ఇది 2002లో ఏర్పడినది, 50కి పైగా దేశాల్లో ఉన్న 80కిపైగా లింఫోమా పేషెంట్ గ్రూపులు ఇందులో భాగస్వామ్యం అవుతారు. ప్రతి ఏడాది ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రచారం నిర్వహిస్తారు. దీని ద్వారా ఈ వ్యాధిపై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడంతో పాటు బాధితుల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని వారికి మద్దతుగా ఉండటం లక్ష్యం.గ్లోబోకాన్ 2022 డేటా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 6 లక్షల కేసులు నమోదు కాగా, 2.5 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న క్యాన్సర్. చాలామందికి ఈ వ్యాధి గురించి అవగాహన లేకపోవడం వల్ల చికిత్స ఆలస్యమవుతుంది. ముందే గుర్తించి, సరైన చికిత్స ద్వారా కోలుకోవడానికి మంచి అవకాశాలు ఉంటాయి.

2025 %-% లింఫోమా అవగాహన థీమ్:

ఈసారి థీమ్:" లింఫోమాతో బాధపడుతున్నవారు వారి సంరక్షకులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి గురించి మాట్లాడేలా చేయడం. 67% రోగులు %-% ఆందోళన, డిప్రెషన్, క్యాన్సర్ మళ్లీ వస్తుందేమో అన్న భయం, 64% %-% ఉద్యోగానికి తిరిగి వెళ్లడం కష్టం అనిపించడం, 91% సంరక్షకులు %-% మానసికంగా గట్టిగా ఇబ్బందిపడుతున్నారు, కానీ ఈ భావాలను ఎవరికీ చెప్పుకోలేకపోవడం, మానసిక ఆరోగ్యంపై మాట్లాడే అవకాశం లేక పోవడం ప్రధాన సమస్య మానసిక బలం కూడా శారీరక ఆరోగ్యానికి సమానంగా అవసరం. మానసిక నిపుణులతో మాట్లాడటం, సపోర్ట్ గ్రూపుల్లో కలవడం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. చివరికి, క్యాన్సర్ అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే, అదే జీవితం కాకూడదు.

# తెలంగాణ వివాహ గమ్యస్థానంగా ఎదగాలి

**- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు - ఘనంగా సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్**



హైదరాబాద్, సెప్టెంబర్ 14, 2025: తెలంగాణ వివాహ గమ్యస్థానంగా ఎదగాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర పర్యాటక శాఖ మద్దతుతో హైదరాబాద్‌లోని అక్షయ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన నాలుగో టీసీఈఐ సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ గ్లోబల్ 2025ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవెంట్ ఇండస్ట్రీ అనేది కలలను నిర్మించే ఆర్కిటెక్టులకు నిలయమన్నారు. వీరంతా అద్భుతమైన క్షణాలను సృష్టించే కళాకారులు అన్నారు. ఇద్దరు వ్యక్తులను మాత్రమే కాదని, రెండు కుటుంబాలను, రెండు సంస్కృతులను కలిపే వారధిగా పని చేస్తున్నారని చెప్పారు. మనం వెడ్డింగ్ డెస్టినేషన్ల గురించి ఆలోచించినప్పుడు ఎక్కువగా రాష్ట్రానికి బయట ఉన్న ప్రాంతాలనే గుర్తు చేసుకుంటామన్నారు. కానీ తెలంగాణ ఈ భావనను మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. మన రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి బడ్జెట్‌కు సరిపోయేలా.. గ్రాండ్ గా వెడ్డింగ్‌లు నిర్వహించేందుకు అందమైన వేదికలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతిష్ఠాత్మక వెడ్డింగ్ ప్లానర్ల అందరికీ నా మనవి ఏమిటంటే.. 'తెలంగాణను కొత్త దృష్టితో చూడండి, దేశ, విదేశాల్లో మీ క్లయింట్లకు ఈ గమ్యస్థానాలను పరిచయం చేయండి. తెలంగాణ టూరిజం మీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ అందమైన వేదికలను ప్రపంచానికి చూపించేందుకు మీ సహకారం కావాలి. దయచేసి మీ పరిధిని దక్షిణ భారతానికి మాత్రమే పరిమితం చేయకండి. మీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందగల గొప్ప ప్రతిభ ఉంది. అందువల్ల, తదుపరి ఎడిషన్‌ను 'ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాన్ఫరెన్స్'గా రూపొందించాల్సిన సమయం ఇదేనని' చెప్పారు. తెలంగాణను ప్రముఖ వెడ్డింగ్ డెస్టినేషన్‌గా మారుద్దామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వెడ్డింగ్ ఇండస్ట్రీలో తెలంగాణకు అగ్ర స్థానాన్ని తీసుకురావడానికి మనమంతా కలిసి ముందడుగు వేద్దామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణకు అగ్రగామి వెడ్డింగ్ డెస్టినేషన్‌గా ఎదిగే సామర్థ్యం ఉన్నప్పటికీ, పెద్దస్థాయి వివాహాలు ఎక్కువగా జరగడం లేదన్నారు. రాజస్థాన్, కేరళ వంటి ఇతర రాష్ట్రాలు ఇప్పటికీ ముఖ్యమైన గమ్యస్థానాలుగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు మూడు ప్రత్యేకమైన ప్రదేశాలను వెడ్డింగ్ డెస్టినేషన్లుగా ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు. ఇవన్నీ నగరానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. అవి.. అనంతగిరి, నాగార్జునసాగర్, సోమశిల అన్నారు. వివాహ ప్రణాళికకర్తలకు, ముఖ్యంగా రాష్ట్రానికి వెలుపల నుంచి వచ్చే వారికి సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అత్యంత సులభంగా సేవలు పొందే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కాంగ్రెస్‌కు 450 పైగా ప్రతినిధులు, 600 మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. భారతదేశ వెడ్డింగ్, ఈవెంట్స్ రంగానికి ఒక కీలక ఘట్టంగా చెప్పవచ్చు. అంతర్జాతీయ వక్తలు అలీ బక్తియార్, స్టెఫానీ, గిడియాన్, పర్వరిట్ మాస్టర్ క్లాస్లు నిర్వహించారు. కళా నైపుణ్యం, ఆచారాలు, సాంకేతికత, సాంస్కృతిక కలయిక వంటి విభాగాలపై మాట్లాడారు. భారత ప్రొఫెషనల్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎదగడానికి ప్రేరణ పొందారు. ఫ్లోరల్ ఎక్స్‌ట్రావగాంజాలో డిజైనర్లు తమ ప్రత్యేక డెకర్ కాన్సెప్ట్‌లతో ప్రేక్షకులను మెప్పించారు. స్వాన్ వెడ్డింగ్ అవార్డ్స్ కోసం దేశవ్యాప్తంగా 150 నామినేషన్లు వచ్చాయి. వ్యాపారాలు పెంచేందుకు, ఆవిష్కరణలు, ప్రాక్టికల్ స్ట్రాటజీ డైనమిక్ వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చలు జరిగాయి. దక్షిణ భారతీయ సంగీతం, నృత్యం, కళల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాకుండా, వెడ్డింగ్ ప్రపంచానికి ఒక నిర్వచక ఘట్టంగా నిలిచింది. ప్రపంచంలో అత్యంత ఆకట్టుకునే వెడ్డింగ్ గమ్యస్థానంగా ఇది నిలిచింది. దీని ప్రభావం ఈ రెండు రోజులకు మించిన అంతర్జాతీయ గుర్తింపును అందిస్తుంది. ఈ కార్యక్రమంలో టీసీఈఐ అధ్యక్షులు ఏ బలరాం బాబు, జాతీయ కార్యదర్శి రవి బురా, కోశాధికారి తౌఫిక్ ఎం ఖాన్, సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం సాయి శ్రవణ్, సహ-సమన్వయకర్తలు హిరీష్ రెడ్డి, మహబూబ్ షేక్, కార్తీక్ వెపురి, ఆర్యన్ రాజ్‌పుత్, శరణ్ కందాల, ప్రవీణ్ అగర్వాల్, నితికా ఖండేల్వాల్ పాల్గొన్నారు.